
# జననీ జన్మభూమిశ్చ!...

పేర్వారం రాములు



పుడమితల్లి వీపుమీద నాజూగ్గా సాగిన పొడవైన జడలాంటి నల్లని తారురోడ్డు. మిట్టపల్లాల్ని మింగేసి ఏమీ ఎరగని నంగనాచిలా పడి ఉంది సాఫీగా. ఆ తారు రోడ్డు మీద శరవేగంతో దూసుకుపోతున్న కారు. ఉన్నట్లుండి ఆ కారుకు ఏదో అడ్డుపడింది. ఒక్క సడన్ బ్రేక్!- ఆ సడన్ బ్రేక్‌తో ఆ కారు ఎన్నికుదుపులకు లోనవుతుందో అంతకు రెట్టింపు ఒడిదుడుకులకు లోనయింది నా జీవితం!

నిజం! వెనక్కు తిరిగి చూసుకొనే తీరికలేదు. నింపాదిగా ఊపిరి పీల్చుకునే అవకాశం లేదు. టెన్షన్ ఉచ్చులో తగులుకొని కాలంతో పోటీపడ్తూ పరుగెత్తిన బతుకు!- ఇప్పుడు 'కాలం ఎలా గడుస్తుంది?' అన్న ప్రశ్నకు జవాబు చెప్పలేని నిస్సహాయ స్థితిలో శరీరంలో శక్తి ఉంది. ఆలోచనకు పదును ఉంది. పనిచేయాలన్న తపన ఉంది. అయినా ''నువ్వు చేసిన సేవలు ఇక చాలు. ఇంట్లో కూర్చో, తిన్నగా కూర్చోలేనా. పనిచేయాలంటావా? ఉన్నాయి గదా గోళ్లు గిల్లుకో!'' అని ప్రభుత్వం తన సహృదయతను ప్రకటించింది.

ఈ ప్రహసనానికి పెట్టిన ముద్దులపేరు రిట్టైర్మెంట్!

మనిషి జీవితంలో చావు పుట్టుకలు ఎంత సహజమో? కాలగమనంలో వెలుగు చీకట్లు ఎంత సాధారణమో? జీవితం మంచి చెడుల సమ్మిళితం అన్నమాట ఎంత సత్యమో, ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ అంతే సహజం. సర్వసాధారణమైన ఈ సంగతి తెలియనివాడిని కాను. అయినా నన్ను దిగులు పట్టుకొనింది.

అది గమనించిన కొందరు మిత్రులు-

''శ్రీరాం! అమెరికా వెళ్లి మీ బంధువులతో నాలుగైదు నెలలు గడిపి రావయ్యా. ఈ మానసిక అశాంతి పోతుంది. చేసింది బిజీగా ఉండే ఉద్యోగం కదా? బతుకు బండికి సడన్ బ్రేక్ పడినట్లయింది. అందువల్ల దిగులు తప్పదు. మా మాట విని అమెరికా వెళ్లిరావయ్యా!'' అంటూ ఉచిత సలహాలిచ్చారు- ఎంతైనా ఖర్చులేని వ్యవహారం కదా!

నా పెదాలమీద నిరసన దరహాస రేఖ తొంగి చూసి తొలిగిపోయింది.

''శ్రీరాం! స్థలం మార్పు మనిషిలో ఊహించని మార్పులు తెస్తుంది. నవ్వులాటగా తీసుకోవద్దు. ప్రయత్నించు'' అంటూ ఒత్తిడిచేశారు.

''మీ మాటల్ని నేను నవ్వులాటగా తీసుకోవడం లేదు. నా పరిస్థితికి నాకే నవ్వు వచ్చింది. మా కుటుంబంలో లేదా బంధువర్గంలో ఈమాత్రం చదువుకొని పైకొచ్చిన వాడిని నేనొక్కడినే. నాకు ఈ హైదరాబాద్ రావడానికే తలప్రాణం తోకకొచ్చింది. ఇక గగన వీధుల్లో పయనించి మావాళ్ల అమెరికా వరకా?'' అంటూ గల గలా నవ్వాను.

''అయితే మా అబ్బాయి దగ్గర ఉండి రండి. మీరు ఉన్నన్నినాళ్లు మీకు ఏలోటు రాకుండా జాగ్రత్తగా చూసుకునే పూచీమాది.'' అంటూ చాలా మంది ఆఫర్ చేశారు.''

నేనే ఒప్పుకోలేదు.

ఈ విదేశాల ప్రసక్తి వస్తేచాలు! మా శ్రీమతి ఎదుట నిలబడి నిలదీసినట్లనిపిస్తుంది. అనిపించదా మరి? ఆమెతో చాలాకాలంగా చెపుతూ వస్తున్నాను-'నిన్ను తప్పక విదేశాలకు తీసుకువెళ్తాను?' అని. చెప్పడం వరకే కానీ నేనా పనిచేయలేకపోయాను.

అందుకే ఆమె-

''అందరూ సింగపూర్ వెళ్లి వస్తున్నారు. వాళ్ల అదృష్టం అలా వుంటే నా ఖర్మ ఇలా కాలింది. చేసుకున్న వాళ్లకు చేసుకున్నంత. ఎక్కడికి వెళ్లినా మీరొక్కరే వెళ్లి వస్తుంటారు. విమానాల మీద ఊరేగడం మీవంతు. ఈ కొంపలో గొడ్డుచాకిరీ నా వంతు. మిమ్మల్ని కట్టుకొని నేనేం సుఖపడ్డానని?'' అంటూ ఒకటి రెండుసార్లు బాధపడింది.

ఆ మధ్య నేను ట్రైనింగ్ కోసం ఇంగ్లాండు వెళ్లి అక్కడినుండి ఫోన్‌లో పలకరిస్తే ''నువ్వు ఒక్కడివే అక్కడ ఎంజాయ్ చేస్తున్నావ్ కదూ? ఇంటికి రా నీ సంగతి చెప్తా!'' అని బెదిరించింది కూడా!

మా ఆవిడకు ఎవ్వరో సింగపూర్ అందచందాలను అక్కడ దొరికే రకరకాల వస్తు సామగ్రిని బాగా వర్ణించి పురెక్కించినట్లుంది. ఎప్పుడు నన్ను చీవాట్లు పెట్టాలన్నా ఆమెకు అదొకసాకు! అందుకే-

''ఆc ! మీరు నన్నేమైనా సింగపూర్ తీసుకవెళ్లారు గనకనా మీకు సేవలు చేసిపెట్టడానికి. ఈ చాకిరీ నావల్లకాదంటే కాదు బాబూ! ఇక నుంచి మీ బట్టలసంగతి నేను పట్టించుకోనంటే పట్టించుకోను. ప్రతి నాలుగేండ్లకొకసారి మీ యూనిఫాం చుక్కలు అశోకసింహాలు మారుతూ వుంటాయి. వాటిని గుర్తుంచుకోవడం నా తరం కాదు'' అంటూ విసుక్కొనేది.

మనిషి జీవితంలో చావు పుట్టుకలు ఎంత సహజమో? కాలగమనంలో వెలుగు చీకట్లు ఎంత సాధారణమో? జీవితం మంచి చెడుల సమ్మిళితం అన్నమాట ఎంత సత్యమో, ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ అంతే సహజం. సర్వసాధారణమైన ఈ సంగతి తెలియనివాడిని కాను. అయినా నన్ను దిగులు పట్టుకొనింది.

సింగపూర్ వెళ్లాలనే ఆమె ప్రగాఢ వాంఛను తీర్చలేకపోయినందుకు నాకు ఒకవిధంగా బాధకలిగినా కిందపడినా పైచెయ్యి నాదే అన్న మగబుద్ధి కదా!

''అయ్యో మతిలేని నా శ్రీమతి గీతలో కృష్ణుడు ఏమనిచెప్పాడు?- ప్రతిఫలాపేక్ష కోరని కర్మచేయాలన్నాడు కదా! ప్రతిరోజు ఘంటసాల గీతాసారాన్ని తనివిదీరా జుర్రుతున్నావ్ కదా! మరి ఇదేనా నీవు నేర్చుకున్నది'' అని ఏదో మహా ఘాటుగా జవాబు ఇచ్చినట్లు నాలో నేను పొంగిపోయేవాడిని.

ఆమె కూడా మూడు దశాబ్దాలకు పైగా అర్ధ శరీరాన్ని పంచుకొన్న శక్తిగదా!

''శ్రీరాం! కృష్ణభగవానుడు ప్రతిఫలాన్ని ఆశించవద్దన్నాడు కానీ- కర్మచేయకూడదన లేదు గదా! అర్జునుడితో ఎంతమందిని చంపించాడు. ఆ మాత్రం ఎరగననుకున్నావా?'' అని నోరుమూయించేది.

మా సంసారం సాగరంలో సతిపతుల మధ్య సింగపూర్ ప్రయాణం అపుడపుడూ ఇలా కోపతాపాలను సృష్టిస్తూ తనకు తానే వాయిదా వేసుకొంటూ ఉంటే- మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ వ్యవహారంలా రిటైర్మెంట్!

అయితే నేను మనిషి నీతి నిజాయితీలకు... శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుందని నమ్మేవాడిని. ఆ నమ్మకమే నాలో అంకితభావానికి ఆశ్రయమిచ్చింది. అది గుర్తించినట్లుగా ప్రభుత్వం నాకు మరొక బాధ్యతాయుతమైన ఉద్యోగాన్ని కట్టబెట్టింది. ఆ కారణంగా ఆ ఉద్యోగంలో రెండు నెలలు చాలా బిజీగా గడిచిపోయాయి.

అప్పుడు రోమ్‌లో ఉంటున్న నా మిత్రుని నుండి అనుకోని విధంగా ఆహ్వానం అందింది.

రొట్టెవిరిగి నేతిలో పడడమంటే ఇదేనేమో!- రోమ్ వెళ్లడానికి నిర్ణయించుకొన్నాను. రెండువారాల సుదీర్ఘ ప్రయాణానికి ప్రణాళిక సిద్ధం చేసుకొన్నాను. ఈ యాత్రలో మా శ్రీమతి చి.ల.సౌ. ప్రియను వెంటతీసుకొని పోవాలనుకొన్నాను. ఇంత కాలానికి ఆమె కోరిక తీరుస్తున్నందుకు ఆనందంగా ఉన్నా ఆశీర్వాదంలో ఉన్న కిటుకు గ్రహించారనుకొంటాను. అది నా స్వార్థం. ఆవిడ చి.ల.సౌ అయితే నేను ఆటోమేటిగ్గా దీర్ఘాయుష్మణ్ణి అయిపోతాను గదా! సతీసావిత్రి కథ గుర్తుకొస్తుంది కదూ!

నేను ఇటలీ ప్రయాణం ఖరారు కాగానే గిబ్బన్ మహాశయుడి 'డిక్లైన్ అండ్ ఫాల్ ఆఫ్ రోమన్ ఎంపైర్' తెప్పించుకొన్నాను. అది మన మహాభారతం వంటి ఉద్గ్రంథం. అదిపూర్తిగా చదవడానికి కనీసం మూడునెలలైనా పడుతుంది. అందుకే ఒక వందపుటలు చదివి ఆపేశాను. ఎందుకంటే ఇంకొకవారం లోపుగానే ఇటలీ ప్రయాణం. రోమ్ చూస్తే అన్నీ తెలుస్తాయని తృప్తిపడ్డాను.

మా ఆవిడ సింగపూర్ వెళ్లలేదన్న బాధను ఉపశమింపచేయడానికి తిరుగు ప్రయాణంలో ఒక రోజు దుబాయ్‌లో ఉండేలా ఏర్పాటు చేసుకున్నాను. ఆ మాటే అవిడతో అన్నాను.

''దుబాయ్ అంటే ఏమనుకున్నావ్? అచ్చు సింగపూర్‌లాగే వుంటుంది. ఎన్నెన్నో వస్తువులు దొరుకుతాయి. ఎంచక్కా కొనుక్కోవచ్చు. పైగా చాలా చవక.''

''అంటే మనం తిరుగు ప్రయాణంలో సింగపూర్‌లో దిగుతామా?'' అని మా ఆవిడ ఆతృతగా అడిగింది. ఎందుకో ఆమెకు ఫారిన్ ట్రిప్ అంటే సింగపూర్ వెళ్లడమే అన్న ఒక అభిప్రాయం బలంగా ఏర్పడింది.

నా విసుగు ముసుగు తీసుకొనింది.

''సింగపూర్ కాదహె! చీటికి మాటికి సింగపూర్ సింగపూర్ అంటావు. అక్కడ ఏమీ ఉండవు. నేను చెప్పేది దుబాయ్ గురించి. తిరుగు ప్రయాణంలో నీకు కావలసినన్ని వస్తువులు... సెంట్లు... చీరలు కొనుక్కో!'' అన్నాను.

కటువైన నా మాటలకు మా ఆవిడ కండ్లల్లో గిర్రున నీళ్లు తిరిగాయి. అయినా, తమాయించుకొని ''సరే సరే! ఏదో ఒకటి!'' అని తలో తాను గొణుక్కుంటూ! విసురుగా వెళ్లిపోయింది.

ఇక సరే! చేస్తున్నవి సంసారాలు. అడుగుకొక్కటి కాకపోయినా అప్పుడప్పుడు ఇలాంటి గిల్లికజ్జాలుంటేనే అవి సంసారాలు అనిపించుకుంటాయి. లేకుంటే నిస్సారంగా ఉంటాయి.

ఇక ఇటలీ ప్రయాణానికి కావల్సింది విమానం టిక్కెట్లు. ఆ ప్రయత్నంలో పడ్డాను. చలికాలం. ఆ కారణంగా ఆల్‌టాల్‌యా వాళ్లు సగం ధరలకే

టక్కట్లు ఇచ్చారు.

ఏ పనీపాట లేకుండా కూర్చుంటే కాలం గడ్డకట్టినట్లనిపిస్తుంది కానీ ఇటలీ ప్రయాణం తగిలే సరికి గంటలు నిముషాల్లా రూపాంతరం చెందాయి. ఇటలీ బయలుదేరే రోజు రానేవచ్చింది. మా శ్రీమతి సామాన్లు సర్దడంలో లీనమైంది. నేను మొదటి నుండి చెప్తూనే ఉన్నాను. లెస్ లగేజీ మోర్ కంఫర్ట్ అని! సింపుల్‌గా నాలుగైదు చీరలు చాలని...:. సామాన్లు ఎక్కువైతే విమానాశ్రయాల్లో కష్టాలు కూడా ఎక్కువవుతాయని! అన్నీ అతిజాగ్రత్తగా విన్నట్లు తలాడించినా ఈ ఆడవాళ్ల మనస్తత్వాలు నాకు తెలుసు. ఆ సందేహంతోనే ఆవిడ సూట్‌కేస్ ఆకస్మిక తనిఖీచేశాను. బాబోయ్! అది సూట్‌కేస్ కాదు. ఒక చిన్న తిండికొట్టు. గారెలూ... లడ్డూలు... ఆవకాయ సీసాలు... ఆవునేతి డబ్బాలు.. కందిపొడి.. కరివేపాకు పొడి... వగైరా వగైరా!

నాకు చిర్రెత్తుకొచ్చింది.

''ఏంటివన్నీ?'' అని గద్దించాను.

''ఏదో దొంగసొత్తులు సీజ్ చేసిన పోలీసు ఆఫీసర్ మాదిర్తో ఏవిటా గద్దింపులు? ఇవేమీ దొంగ సొత్తులు కావండీ! స్వయంగా కష్టపడి మీ కోసరం నేనే తయారుచేశాను. ఆమాట కొస్తే మా ఫ్రెండ్ విమల అమెరికా వెళ్తూ ఇవన్నీ తీసుకొని పోలేదా?'' అని రెట్టించింది.

''ఒసే పిచ్చిమొకమా! మీ ఫ్రెండ్ అమెరికా వెళ్లింది కోడలు కాన్పు కోసం. ఆమె అక్కడ ఆరునెలలుండింది. అందుకే అవన్నీ అవసరమయ్యాయి. మనం ఇటలీలో ఏ నగరంలోనూ ఆరు ఘడియల కంటే ఎక్కువ ఉండలేం. తీసేయ్. ఇవన్నీ తీసేయ్! మనది సత్రం నిద్ర మఠం భోజనమే!'' అని అరిచినంత పనిచేశాను.

ఆ దెబ్బతో సూట్‌కేస్‌లో సామాన్లకు అమాంతంగా కాళ్లొస్తే అవన్నీ స్టోర్ రూంలోకి దౌడు తీశాయి.

నేను మాత్రం సింపుల్‌గా నాలుగు ప్యాంట్లు నాలుగు షర్టులు నా సూట్‌కేసులో పెట్టుకున్నాను. తీరా ఎయిర్ పోర్టుకెళ్లి చూస్తే నా సూట్‌కేసు, టి.బి. పేషంటులా చిక్కిశల్యమై వెక్కిరిస్తూ ఉంది. మా ఆవిడ సూట్‌కేసు జపానీస్ సుమో మల్లయోధునిలా బాగా బలిష్టంగా లావుగా వుంది. నా కోపం కొంకర్లు తిరిగింది. అయితే వీడ్కోలు చెప్పడానికి వచ్చిన బంధుమిత్రులు నా చుట్టూ ఉన్నారు. నిస్సహాయంగా మింగలేక కక్కలేక మిన్నకుండిపోయాను.

సరే! రాత్రి 7.30 గంటలకు బయలుదేరిన మా విమానం మూడు గంటల ప్రయాణం తర్వాత దుబాయ్ చేరుకుంది. అక్కడ వేరే విమానం మారడానికి నాలుగు గంటల వ్యవధి ఉంది. అక్కడి డ్యూటీ ఫ్రీ షాపుల్లో ఉన్న విదేశీ వస్తువుల్ని చూసి మా ఆవిడ చాలా ఉద్విగ్నతకు లోనైంది. అసలు దుబాయ్ ఎయిర్‌పోర్టు నిండా వందలాది షాపులున్నాయి. ఆ షాపుల్లో బూట్ల నుండి సూట్లు కోట్ల వరకు.. కాలి మట్టెల నుండి రత్న ఖచిత కిరీటాల వరకూ... సైకిల్ నుండి రోల్సు రాయిస్ కార్ల వరకూ... సెంట్లు పెన్నులు వాచీలు అన్నీ ప్రదర్శిస్తారు. ఆ షాపులు ప్రయాణీకులు సౌకర్యార్థం ఇరవై నాలుగు గంటలూ తెరిచి ఉంచుతారు. మూడు గంటలు కాళ్లు నొచ్చేంత వరకు అన్ని కలియతిరిగాం. శ్రీమతి కొన్ని వస్తువులు కొనబోతుంటే- తిరుగు ప్రయాణంలో కావలసినన్ని కొనుక్కోవచ్చని వారించాను. తర్వాత ఇటలీలో నిమిలాన్ వెళ్లే విమానం ఎక్కుతుంటే మా ఆవిడ ''అబ్బ! సింగపూరు ఇంత బాగుంటుందని నేను కలలో కూడా ఊహించలేదండీ'' అనింది.

'ఈ పిచ్చికి మందెక్కడుంది?' అన్న ఆశ్చర్యంలో నుండి తేరుకొని విమానం ద్వారం వద్ద నిలబడి ''అబ్బా! సింగపూర్ కాదమ్మా ఇది. దుబాయ్ దుబాయ్! ఏదీ గట్టిగా అను దుబాయ్'' అని



## లవ్‌లీ గర్ల్

ఒక చిన్న టవున్‌లో పుట్టి పెరిగిన సుస్మితా సేన్ మిస్ యూనివర్స్‌గా ఎంపిక కావడం ఆమె జీవితంలో సాధించిన విజయమైతే, ప్రేమించిన వ్యక్తిని పొందలేకపోవడం ఆమె అపజయం. హీరోయిన్‌గా సుస్మిత ఎప్పుడూ ఒక్క వెలుగు వెలిగింది లేదు. ఆమె మొహంలో సరైన భావాలు పలకవు. సినిమాల్లోకి రాకముందు రజత్ అనే కుర్రాడిని ప్రేమించింది. తరువాత ఏవో గొడవలు. మర్యాదపూర్వకంగా విడిపోయారు. తరువాత విక్రమ్ భట్. ఆ ప్రేమ కూడా పరాజయం పాలైంది. ఆ తరువాత సంజయ్ కపూర్, సంజయ్ నారంగ్, ఇప్పుడు రణ్‌దీప్ సూడా. ఈ ప్రేమ ఇంకా కొనసాగుతూనే వుంది.

గట్టిగా అరిచాను.

''దుబాయ్ మాట దేవుడెరుగు! మా శ్రీమతి యూసిల్లీబాయ్!'' అన్నట్లుగా చూస్తూ ఉంది నన్ను.

అంతలో నా అరుపులకు ఎయిర్‌హోస్టెస్ పరుగెత్తుకుంటూ వచ్చింది. ఆవిడ ఇటలీకి చెందిన తెల్ల జాతీయురాలు. శ్వేతనాగులాగా బుసలుకొడుతూ ''చూడబోతే పెద్దమనిషిలా ఉన్నారు. ఇలాగేనా ఆడవాళ్లతో ప్రవర్తించేది. ఆవిడ ఎలా బాధపడిపోతున్నదో చూడు. భార్యని ప్రేమించడం తెలియకపోతే ఎందుకు వెంట తీసుకొచ్చావు. ఆవిడకు క్షమాపణలు చెప్పు. ఊ! చెప్పు'' అని చీవాట్లు పెట్టింది. విమానంలోని ఇతర ప్రయాణీకులంతా నావైపే చూస్తున్నారు అసహ్యంగా. నాకు పరిస్థితి అర్థమైంది. చిన్నప్పుడే నేను సూక్ష్మగ్రాహిని అని మా నాన్న అంటుండేవారు. ప్రయాణీకులు సానుభూతి కూడా ప్రియవైపే ఉంది. జరిగింది చెబితే ఎవరూ నమ్మరు. అసలు ఈ వ్యవహారం అంతా తెలుగులో నడిచింది కదా. ఈ విషమ స్థితి నుండి బయటపడాలంటే ఒక్కటే మార్గం. 'రోమ్ నగరంలో రోమన్ లాగా ప్రవర్తించు' అన్న ఇంగ్లీషు సామెత గుర్తుకొచ్చింది.

అంతే! నేను చటుక్కున వంగి ''సారీ ప్రియా!'' అని మా ఆవిడ మెడలు వంచి పెదాలపై ఒక ముద్దిచ్చాను. చాలా ఘాటుగా! మా ఆవిడ ఎంతో అవమానానికి లోనైనట్లు ఫీలై ''ఛీ.. ఛీ.. మీరు విద్య ఉన్న వింత పశువు'' అని గొణిగింది. ఈ మాట ప్రయాణీకుల చెవుల్లో పడిందో లేదో కానీ మా మధ్య రాజీ కుదిరిందని వాళ్లంతా చప్పట్లు చరిచి గొల్లున నవ్వారు. నా మనసు కకావికలమైతే ''ఇక నుంచి నీతో మాట్లాడేది లేదు పబ్లిగ్గా అవమానించావు'' అని సీట్లో జారగిలపడి నిద్ర నటించాను. నిద్రకుపక్రమించినా విమానం బయలుదేరిన కాసేపటికి ఎయిర్ హోస్టెస్ పెట్టిన భోజనంలో భూచరాలు, వాయుచరాలు, జలచరాలు ఉండడం చూసి నాకు డోకు వచ్చినట్లయింది. దాంట్లో సరీసృపాలు కూడా ఉండచ్చుననుకొని, వద్దని తిప్పి పంపేశాను. ఇక రాత్రి ఉపవాసమే అని తీర్మానించుకొని కళ్లుమూసుకొని పడుకున్నాను. మాగన్నుగా నిద్రపట్టింది. ఆ స్థితిలో ఎవరో తట్టినట్లనిపించింది. కళ్లు తెరిచాను. శ్రీమతి దద్ధోజనం పెట్టిన ఒక ప్లేట్ నా ముక్కు ముందు ఉంచి పట్టుకుంది. కరివేపాకు, శొంఠిపొడి సమ్మిళితమైన వాసన నోరూరించేలా నాసికాపుటాలను అదరగొడుతున్నాయి. ఇక సందేహించకుండా గభాలున ప్లేటు లాక్కుని అంతా నేనే లాగించేశాను. మా ఆవిడ తృప్తిగా నవ్వుకొని నిద్రకుపక్రమించింది.

తెల్లవారు జామున విమానం మొదట టర్కీ రాజధాని అంకారా నగరం, తర్వాత ఇస్తాంబుల్ మీదుగా ఎగురుతుంటే అది ఒక అద్భుత దృశ్యం. మా ఆవిడను నిద్రలేపాను. టర్కీ దేశ ప్రాశస్త్యాన్ని గురించి చెప్తూ ఆ అద్భుత దృశ్యాన్ని చూడమన్నాను. టర్కీ అటు యూరోపు ఖండానికి కాని ఇటు ఆసియాకు కాని చెందదని, దాన్ని ఆసియా మైనర్ అంటారని వివరించాను.

''అబ్బా ఎంత పెద్దపట్టణం?'' అని మా ఆవిడ ఆశ్చర్యపోయింది!

అంత పెద్ద పట్టణాన్ని చూసి ఆమె ఆశ్చర్యపడ్డే నన్నొక ఆశ్చర్యం వెన్నాడుతూనే ఉంది కదా! అదే అడిగాను.

''అవును ప్రియా! నిన్ను అందరూ అన్నపూర్ణ అంటూంటే ఏమిటో అనుకున్నాను. ఇంతకూ నలభైవేల అడుగుల ఎత్తులో ఎగురుతున్న విమానంలో దద్ధోజనం ఎలా సృష్టించావు?'' అని. ఆమె ముసి ముసిముసిగా నవ్వుతూ చేతిలోని వ్యానిటీ బ్యాగువైపు ధీమాగా చూసింది అందులోనుంచే అన్నట్లుగా. నా చూపులు చేతులు కట్టుకొని వ్యానిటీ బ్యాగ్‌కు ప్రదక్షిణం చేస్తుంటే–

''అందరి ఆడవాళ్లలాగే నేను వ్యానిటీ బ్యాగ్‌లో పౌడర్లూ స్నోలు పెట్టుకోలేదండీ! దీంట్లో ఉన్నవన్నీ మీ కోసరం తయారుచేసిన ఆహారపదార్థాలూ మందులే. ఒక నీళ్ల బాటిల్ కూడా'' అని సర్రున జిప్ లాగి నీళ్లబాటిల్ నాచేతికిచ్చింది. పదిగంటల తర్వాత గండిపేట నీళ్లు తాగుతుంటే ఎంతో ఆనందంగా తోచింది. నేను గంభీరంగా మొహం పెట్టి ''నా కోసం ఎంత త్యాగం చేశావు ప్రియా! ఇప్పుడు నిజంగానే ముద్దుపెట్టుకోవాలనిపిస్తుంది!'' అన్నాను.

అంతే! నేను చటుక్కున వంగి ''సారీ ప్రియా!'' అని మా ఆవిడ మెడలు వంచి పెదాలపై ఒక ముద్దిచ్చాను. చాలా ఘాటుగా! మా ఆవిడ ఎంతో అవమానానికి లోనైనట్లు ఫీలై ''ఛీ.. ఛీ.. మీరు విద్య ఉన్న వింత పశువు'' అని గొణిగింది. ఈ మాట ప్రయాణీకుల చెవుల్లో పడిందో లేదో కానీ మా మధ్య రాజీ కుదిరిందని వాళ్లంతా చప్పట్లు చరిచి గొల్లున నవ్వారు.

ప్రియ సిగ్గుతో కుంచించుకుపోయింది.

తర్వాత అర్ధగంటకి తనకి అనుమానం వచ్చి ''అవును. గత పద్నాలుగు గంటలుగా చీకటిగానే ఉందేమిటండీ. విచిత్రంగా ఉందే?'' అని అడిగింది.

భూమి తనచుట్టూ తాను తిరగడం సూర్యుని చుట్టూ తిరగడం టైం జోన్సు వగైరా గురించి వివరించి ''ఇప్పుడు మన విమానం గంటకు వెయ్యి కిలోమీటర్లు వేగంతో పడమర వైపు వెళ్లుతున్నది. భూమి వేగం గంటకు 1400 కిలోమీటర్లు. కాబట్టి సుదీర్ఘమైన రాత్రిలో మనం ప్రయాణిస్తున్నాం. ఇప్పుడు ఇండియాలో ఉదయం పన్నెండు గంటలైంది. కానీ దుబాయ్‌లో పదిన్నర మాత్రమే. ఇక ఇటలీ కాలమానం ప్రకారం ఇప్పుడు ఉదయం ఏడున్నరే అయింది'' అన్నాను. ఆమెకు విషయం అర్థమైనట్లుంది. ''ఓహ్ ఎంత విచిత్రమైనదీ సృష్టి'' అని ఒక వేదాంతిలా పెదాలపై ఒక అందాల మందార మందహాసాన్ని పూయించి నిద్రలోకి జారుకొంది.

మేం మిలానులో ప్లేను మార్చి రోమ్ నగరం చేరేసరికి పగలు పన్నెండు గంటలైంది. మా మిత్రుడు పాపం ఆఫీసు ఎగ్గొట్టి విమానాశ్రయానికి వచ్చాడు. వాళ్లావిడ మమ్మల్ని సొంత తల్లిదండ్రుల్లా చూసుకొంది. రోమ్‌లో ఉన్న రెండురోజులూ వాళ్లింట్లోనే వున్నాం. ఆయన మాకు తన కారూ, జోసెఫ్ అనే కేరళ డ్రైవర్ని ఇచ్చాడు.

ఎంతోకాలంగా చూడాలనుకున్న ఇటలీలో నా ప్రియతో కలిసి రెండువారాల పాటు పర్యటన ఒక గొప్ప అనుభూతి! రోమన్ సామ్రాజ్య ఉత్థాన పతనాలకు సాక్షిగా నిలిచి ప్రపంచంలో క్రైస్తవం నిలదొక్కుకొనేలా చేసి దాని విశ్వవ్యాప్తతకూ.. విస్తరణకూ కీలకమైన చారిత్రక పాత్రను పోషించిన రోమ్ నగరం!... ఆ నగరమంతా కలయతిరిగాం. ఆ నగరంలో జూలియస్ సీజర్ ఫోరం అవశేషాలు... ఆ రోజుల్లో రథాల పరుగు పందాలు నిర్వహించిన మైదానాలు.. ప్రపంచంలోని నాలుగు మహానదులు గంగా, ఓల్గా, నైల్, డాన్యూబ్‌ల ప్రతిబింబంగా నిర్మించి నోవా జలధారాశిల్పాలు– స్మృతిపథంలో చెరిపినా చెరగని కమనీయదృశ్యాలు.

రెండువేల ఏడువందల సంవత్సరాల క్రితం నిర్మించిన క్రీడాప్రాంగణం 'కోలోసియం'ను చూసి ఆశ్చర్యంలో నుండి తేరుకోలేకపోయాం. అక్కడ ఆకలితో అలమటిస్తున్న సింహాలు పులులతో రోమన్ యోధులు తలపడేవారట. మృగమో మనిషో చచ్చేదాకా ఆ పోరు కొనసాగేదట. లక్షకుపైగా ప్రేక్షకులు ఈ దృశ్యాన్ని చూస్తూ ఆనందించేవారట!

ఆధునిక రోమ్ నగరమైన 'యూ'ను దర్శించాం. దీన్ని ముస్సోలినీ రెండవ ప్రపంచయుద్ధానికి ముందు నిర్మించాడు. ఐతే ముస్సోలినీ గురించి మాట్లాడడానికి ఎవరూ ఇష్టపడరు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ చాలాసార్లు రోమ్‌లో బసచేశాడు. భారత స్వాతంత్ర్య పోరాటానికి ఇటలీదేశ సహాయాన్ని కోరాడు. ఆయన బస చేసిన ప్రాంతాల్ని చూపమన్నప్పుడు ఆ సంగతి ఎవరికీ తెలియక పోగా భారత దౌత్య కార్యాలయం ఉద్యోగులకూ తెలియకపోవడం చాలా బాధకలిగించింది. వాటికన్ సిటీలో సెయింట్‌పీటర్స్ క్యాథడ్రల్‌లో రమణీయ శిల్ప సౌందర్యం మాటలకందని ఒక అనుభూతి. ఇక వెనీస్‌నగర వీధులు! అవి వీధులుకావు. కాలువలు! ఆ కాలువల్లో ''గోండోలా'' చిన్న చిన్న పడవల్లో... యాత్రీకులను ఎక్కించుకొని... పొగమంచు పరదాలను చీల్చుకొంటూ... గొంతెత్తి పాడుకొంటూ... వీధి మొగదల్లో కనుమరుగవుతున్న గాయకులు – ఆ కమనీయ గాత్రాలు గుండెల్ని తడిపి కండ్లల్లో కరుగుతాయి.

పాడువా, ఇంపీరియా బాలోవా నగరాల పరిసరాల్లో పర్యటిస్తున్నప్పుడు షేక్స్‌పియర్ నాటకాలను చదువుతున్న అనుభూతి. ఆడ్రియాటిక్ సముద్ర తీరంలో రావెన్నా నగరం. అది చరిత్రకారులు చీకటియుగంగా అభిశంసించిన బైజాంటియం దేశానికి రాజధాని! ఆల్ప్స్ పర్వశ్రేణుల సానువులు.. ఆకాశాన్ని చుంబించాలని ఎత్తుగా ఎదిగి... అక్కడక్కడా మంచు కప్పుతో ఆకాశాన్ని తూట్లుపొడిచే ప్రయత్నంలో శూలాల్లా– ఆ సానువుల్లో సంచారం ఒక రసరమ్య విహారం!

తర్వాత ఇటాలియన్లు ఫిరంజి అని పిలిచే ఫ్లోరెన్సు నగరం చూశాము. మైఖెలాంజిలో కొండపై విహరించాం. మైఖెలంజ్‌లో చిత్రీకరించిన రమ్యమైన చిత్రాలు- రాఫెల్, బెర్నిన్ వంటి కళాకారుల అద్భుత సృష్టికి చేతులెత్తి నమస్కరించాలనిపించింది.

అంతా సవ్యంగానే జరిగింది. కానీ రోమ్‌లో మాత్రం ట్రెవీ ఫౌంటెన్ వద్ద ఒక అమెరికా జాతీయురాలు నన్ను సంభాషణలోకి లాగడం మా ఆవిడకు ఏమాత్రం నచ్చలేదు. ఆ అమెరికా వాసి తమ్ముడు భారతీయ వనితను వివాహమాడి కుటుంబానికి దూరం కావడమే కాకుండా హిందూమతాన్ని స్వీకరించాడట! ''ఐ హేట్ హిందూస్'' అని నన్ను రెచ్చగొట్టింది. నేను హిందూమతాన్ని వెనకేసుకొని రెచ్చిపోయాను. మా సంభాషణకు ఆకర్షితులైన నలుగురైదుగురు శ్వేతనాగులు మా చుట్టూ గుమికూడి కొందరు ఆవిడ తరపున కొందరు నావైపు వాదించడం మొదలుపెట్టారు. మా ఆవిడ చాలా కంగారు పడింది. ఆ శ్వేత జాతీయ వనితలు నా చుట్టూ చేరి గలాటా చేయడం మా ఆవిడకు నచ్చలేదు. దాంతో ఒక నిర్ణయానికి వచ్చినట్లు నా నడుం చుట్టూ చేయివేసి తనవైపు లాక్కుంది. నేను తృళ్లిపడి తమాయించుకొని మా ఆవిడను పొదివి పట్టుకున్నాను. ప్రియ ''అయామ్ హిజ్ వైఫ్. హి ఈజ్ మై మ్యాన్!'' అని గట్టిగా అరుస్తూ రష్యన్ బ్యాలరినా లాగా నాలుగు స్టెప్పులు సైడుకు వేసి నన్ను ఆ గందరగోళంలో నుంచి బయటకు లాగింది. నేను ఆశ్చర్యపోయి. ''ఏమిటి ఈ లాగడం ప్రియా! ఈ లేత గులాబీ వనితలేమనుకుంటారు? అందులో మా వాదన మంచి రసకందాయంలో ఉంది. మధ్యలో తుంచేశావు. హిందూయిజం మంచిదా? క్రైస్తవమా? అనే మీమాంసలో ఉన్నాం'' అన్నాను.

''చాల్లెండి మీ మీమాంసలు. మీ వాక్చాతుర్యాన్ని ప్రదర్శించడానికి వయసులో ఉన్న ఆడవాళ్లే కావాలా? అందులో తెల్లవాళ్లు. నాకు తెలియదా మీ మగవాళ్ల బుద్ధులు!'' అని మా ఆవిడ కోపాన్ని నటిస్తూ కారువైపు లాక్కెళ్లింది. ఈ ఆడవాళ్ల మనస్తత్వాలు ఎంత సున్నితంగా ఉంటాయో అంత స్వార్థంగానూ ఉంటాయి అనడానికి నిదర్శనంగా ఫ్లోరెన్సులో యాదృచ్ఛికంగా మరో సంఘటన జరిగింది. ఇటలీలో బూట్లు ఫ్యాషనబుల్‌గా చవగ్గా ఉంటాయని ఒక షాపులోకి వెళ్లాం. అక్కడ ఒక సేల్సుగర్ల్ స్వయంగా నాకు బూట్లు తొడుగుతూ ముందుకు వంగింది. ఒక లిప్తకాలం నా చూపులు బూట్లపై నుండి తొలగి ఆమె ఎత్తైన ఎదవైపు మళ్లాయి. అది నా తప్పు కాదు. అయినా అది ప్రియ కంటబడింది. ''ఛీ... ఛీ... ఈ బూట్లు ఏమాత్రం బాగాలేవు'' అని బయటికి లాక్కొచ్చింది. అక్కడితో వదిలిపెట్టకుండా నాలుగు చీవాట్లువేసింది కూడా!

కనీసం చూపుల్ని కూడా సహించలేని స్త్రీ మనస్తత్వం ఎంత చిత్రం? అని నిరూపించడానికి ఎదురైన మరో సంఘటన!

మిలాన్ నగరంలో ఒక మంచి ఉలన్ కోటు బేరమాడి కొన్నాను. ఆ అందాల కోటు తొడుక్కుని షాపులోని నిలువుటద్దం నన్ను నేను చూసుకుంటూ నార్సిసస్‌లాగా మురిసిపోతుంటే అక్కడ సేల్సుగర్ల్ కోటు సర్దే నెపంతో నన్ను తడుముతూ ''మీ వయసుకు మీరు చాలా అందంగా ఉన్నారు'' అని నవ్వుతూ అంది ఇంగ్లీషులో. ప్రియకు చిర్రెత్తి ''నో! నో! నాట్ బ్యూటిఫుల్. డోంట్ టచ్ హిమ్!'' అని అరిచింది. పాపం ఆ అమ్మాయి చాలా చిన్నబుచ్చుకొని ''నేను మీ ఆయన్ని ఏం ఎత్తుకుపోను'' అని జవాబిచ్చింది. నేను గబగబా క్యాషియర్ దగ్గరకెళ్లి బిల్లు చెల్లించి బయటపడ్డాను. ఐదునిమిషాల తర్వాత బయటకు వచ్చిన ప్రియను నేను వచ్చిన తర్వాత ఏమైందని అడిగితే ''ఏమైతే మీకెందుకు? ఇందుకా మీరు ఫారిన్ ట్రైనింగ్ అంటే పడిచస్తారు? ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాన్సు వెళ్లి మీరు ఏమేమి ట్రైనింగు పొందుతారో అర్థమైంది.'' అని ఆమె కోపాన్ని కాళ్లల్లోకి చొప్పిస్తే నడకవేగం హెచ్చింది. బిక్క మొగంతో వెనకాల నడవడం నా వంతయింది.

రెండురోజుల తర్వాత వెనీస్ నగరం దర్శించి వెనీజియా అని పిలువబడే వెనీస్ నగరం చేరుకున్నాం. యాత్ర చివరి దశకు చేరుకుంది. అక్కడ ఒకరోజు హోటల్ గదిలో అడిగింది-

''దీని తర్వాత వేసవిలో మీరు ఎక్కడికి వెళ్తారండీ'' అని.

నేను సీరియస్‌గా మొహంపెట్టి ''జర్మనీ వెళ్లాలనుంది. తర్వాత నార్వే వెళతాను'' అన్నాను.

''నార్వేలో ఏముంటుంది''

''నార్వే ఉత్తర ధృవానికి దగ్గరగా ఉన్న దేశం. అక్కడ రాత్రుళ్లు అరోరా బొరియాలిస్ అని వింత రంగుల దృశ్యమాలిక దర్శనమిస్తుంది'' అని చెప్పాను.



## షాక్ సుందరి

పాకిస్తాన్ సెన్సేషన్ నటి మీరాకి స్వంత అభిప్రాయాలు చాలా వున్నాయి. అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనేది ఆమె కల. ''అమ్మాయిలకు జీవితంపై అవగాహన కలిగించి, తమలోని శక్తిని గుర్తించేలా చేసే ఒక సంస్థను నెలకొల్పాలని నా కోరిక. నన్ను చూడండి. నేను పెద్దగా చదువుకోలేదు. గొప్ప కుటుంబంలో పుట్టలేదు. అయితే నమ్మకంతో, విశ్వాసంతో పనిచేశాను. ఎవరైనా సరే తమ మీద తాము నమ్మకముంచి పనిచేస్తే అద్భుతాలు సృష్టిస్తారు'' అంటోంది మీరా.

అప్పుడు సాయంత్రం ఐదుగంటలయింది. నేను గడియారం వైపు చూసి "ప్రియా! ఇప్పుడు దుబాయిలో పగలు మూడుగంటలు ఇండియాలో ఒకటిన్నర" అని అన్నాను.

ప్రియ " ఓహో! అలాగా" అంది.

" ఈవిడకు ప్రపంచ కాలగమనం ఇంకా అర్థమయి చావలేదు!" అన్నభావన నా మొగంలో చోటుచేసుకొనిందేమో! ముప్పై మూడేళ్ల కలిసి ఉండడం మూలాన నా మనస్సులోని ఆలోచనలను పసిగట్టే శక్తి ఆవిడకు అబ్బింది.

"నా అజ్ఞానానికి జాలిపడుతున్నారు కదూ. అయినా ఇంగ్లీషు చదువుల్లోనే అంతా ఉందని ఎందుకనుకుంటారు? ఎంత చదివినా చావు పుట్టుకల వలయం నుంచి బయటపడలేం కదా! వేమన ఏమన్నాడు మీకు తెలుసు. మీరే అప్పుడప్పుడు పాడుతూ ఉంటే నేర్చుకున్నాను. "చావు తెలియలేని చదువులవేలరా?" అనలేదా. మనిషికి చదువు కాదండీ. సంస్కారం ముఖ్యం." అని వేమన అనలేదా.

తిరుగులేని దెబ్బ! ఎప్పుడో చూసిన సినిమాలోని "అబ్బ నీ తీయని దెబ్బ" పాట గుర్తొచ్చింది. తెల్లవారి కార్లో వెనీస్ నుంచి బయలుదేరి మిలాన్ దగ్గర్లోని మాల్పెన్సా ఎయిర్పోర్ట్‌కు బయలుదేరాం.

దారిలో ఒకచోట దూరాన ఒక నదీ, ప్రక్కన లోయా, ఆవల ఒక పర్వతం. దానిపై చిన్న చిన్న ఇళ్లతో మధ్య చర్చితో పొగమంచుతో దోబూచులాడుతున్న ఒక గ్రామం కనిపించాయి. ఆల్ప్స్ పర్వత శ్రేణుల సమీపాన ఉంది ఆ గ్రామం. ఆ దృశ్యానికి నా తనువు పులకించింది.

"ప్రియా! వచ్చే జన్మలో ఈ ఊరిలో పుట్టాలని భగవంతుణ్ణి కోరుకుంటాను" అన్నాను.

ప్రియ నావైపు ఆశ్చర్యంగా ఎగాదిగా చూసింది. "మీరు ఎప్పుడూ పాడే వాల్మీకి రామాయణ శ్లోకం గుర్తులేదా?" అని అంది. "లేదే!" అన్నాను. "రావణ సంహారణానంతరం లంకా నగర సౌందర్యాన్ని సంపదనూ చూసి ఇక్కడే ఉండిపోదామన్న లక్ష్మణునితో రాముడేమన్నాడో గుర్తుకు రావడంలేదా?" అని అడిగింది.

నా చెంప మీద ఛెళ్లున చరిచినట్లు అయింది. మెదడు పొరల్లో నక్కి ఉండిన శ్లోకం నాలుకమీదికి జారి ఒక అనిర్వచనీయమైన అనుభూతిలోకి నెట్టేస్తే నాలోనేనే గొణుక్కొంటున్నాను.

"మీలో మీరు గొణుక్కుంటున్నారు. పైకి గట్టిగా పాడండి" అని బతిమాలింది.

అపిస్వర్ణమయీ లంకా, నమే లక్ష్మణ! రోచతే!
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ!!

చిన్నప్పుడు నాన్న కోరిక మీద పాటలూ పద్యాలు పాడేవాడిని. ఇప్పుడు ఈవిడ కోరిక. శ్రావ్యంగా శ్లోకం ముగిసింది.

"మరి ఈ ఇటలీ ఎంతబాగున్నా మన ఊరికి దిగదుడుపేకదండీ. ఇక్కడ పట్టుమని పదిరోజులు ఉండలేరు మీరు. మొన్న రాత్రి వెనీస్‌లో ఒపెరాకి వెళ్లి పాశ్చాత్య సంగీతం రొద భరించలేక ఆద్యంతం చెవులు మూసుకున్నారు కదా!"

అదీ నిజమేనేమో! అనిపించింది.

మాల్పెన్సాలో విమానం బయలుదేరిన కొంత సేపటికి ప్రియ అడిగింది. " ఏమండీ వచ్చే వేసవిలో మీరు టర్కీకి వెళ్లేటప్పుడు నన్ను కూడా వెంట తీసుకెళ్లరూ! ప్లీజ్"

నాకు చిర్రెత్తుకొచ్చింది.

"టర్కీ కాదే వెర్రి మొగమా. నార్వే. నార్వే అని ఉత్తర ధృవానికి దగ్గరగా ఒక దేశం ఉంది. అక్కడ రాత్రిళ్లు...."

"సరే సరే.. ఆ కథ ఇదివరికే చెప్పారు. అక్కడ రాత్రుళ్లు వింతరంగుల లైట్లు మెరుస్తాయని! సరేగాని నన్ను తప్పకుండా వెంట తీసికెళ్తారు కదూ!"

"ఓ తప్పకుండా..."

నా అంగీకారంతో అసలే అందమైన ప్రియ మొగం ఒక వెలుగు వెలిగిపోతూ ఉంది. ఆ వెలుగులో స్నానిస్తున్నట్లుగా ఒక అనుభూతి. రెక్కలు విప్పుకొన్న ఆ అనుభూతి సీతాకోక చిలుక రెక్కలు ముడుచుకొనిందెప్పుడు? దుబాయి విమానాశ్రయంలో దిగినప్పుడే! అక్కడ ఓ మిత్రుడితో కలిసి షాపింగు చేశాం.

"నా అజ్ఞానానికి జాలిపడుతున్నారు కదూ. అయినా ఇంగ్లీషు చదువుల్లోనే అంతా ఉందని ఎందుకనుకుంటారు? ఎంత చదివినా చావు పుట్టుకల వలయం నుంచి బయటపడలేం కదా! వేమన ఏమన్నాడు మీకు తెలుసు. మీరే అప్పుడప్పుడు పాడుతూ ఉంటే నేర్చుకున్నాను. "చావు తెలియలేని చదువులవేలరా?" అనలేదా. మనిషికి చదువుకాదండీ. సంస్కారం ముఖ్యం." అని వేమన అనలేదా.

"ఈ సింగపూర్‌లో వస్తువులు చాలా చవక సుమండీ" అని ప్రియ అంది.

నేను షాక్ తిన్నాను.

ఈవిడకి సింగపూర్ పిచ్చి వదిలేట్లు లేదనిపించినా నా అనుమానం నాది. కావాలని అలా అంటున్నదా! సింగపూర్ ఎలాగైనా తీసుకెళ్లాల్సిందే అని అన్యాపదేశంగా సూచన చేస్తున్నదా! అని ఆవిడ మొహం వైపు చూస్తే ఆ మొహం మోనాలిసా నవ్వులాగా నర్మగర్భంగా నన్నొక పిచ్చివాణ్ణి చేసేటట్లుంది.

"సరే పద పద. ఇండియా ప్లేను టైమైంది" అని కారువైపు నడిచాను.

దుబాయ్‌లో ప్లేను బయలుదేరిన అర్ధగంట తర్వాత ఆవిడతో "ఇటలీ, ఫ్రాన్సు, దుబాయ్ – వగైరా చూసినందుకు సంతోషంగా లేదూ!" అన్నాను.

"ఫర్వాలేదు. బాగానే వుంది. కానీ వేసవిలో మీతోపాటు టర్కీ తప్పక తీసుకెళ్తారు కదూ!" అంది.

నేను తలబాదుకుంటుంటే మా ఆవిడ అంది. "నాకూ అలాగే ఉంది. విమానం పైకి లేచేటప్పుడూ దిగేటప్పుడూ తలనొస్తుందని మా ఫ్రెండు చెప్పింది" అంది విసుగ్గా.

నేను ఇక భరించలేక "నార్వే అని ఎన్నిసార్లు చెప్పాలి. నీకు సింగపూరు టర్కీల పిచ్చిపట్టింది" అని గట్టిగా అరుస్తూ ఒక్కటిద్దామని చెయ్యి పైకెత్తాను. తోటి ప్రయాణీకుల భీతితో నేను ఎత్తిన చేతిని దించేశాను. దీనికి తగ్గట్లు చిటపటలాడుకుంటున్నామనుకున్న విమానంలో ఎయిర్ హోస్టెస్ నా సీటువైపుకు దూసుకు వస్తూ "ఎన్నిసార్లు చెప్పినా మీ ఆవిడను హింసించడం మానవు కదా! లాభం లేదు. హైదరాబాదులో దిగిన తర్వాత నిన్ను బేగంపేట పోలీసులకు పట్టిస్తాను" అని అరుస్తూ నా సీటు సమీపించింది.

నేను షాక్ తిన్నాను. రెండువారాల క్రితం హైదరాబాదు – దుబాయ్ ప్రయాణంలో ఉన్న ఆవిడే ఈవిడ. 'ఓరి దేవుడా, ఎంతో పెద్ద బతుకు బతికి ఇంటివెనకాల చచ్చినట్లు పోలీసులకు ఈవిడ నన్ను ఒప్పచెప్పడం ఏమిటి?' అనుకున్నాను. కానీ మా ఆవిడ కల్పించుకొని "అక్కర్లేదండీ. మాది ప్రణయ కలహం మాత్రమే. మా విషయంలో మీ జోక్యం అక్కర్లేదు" అని నన్ను రక్షించింది. ఎయిర్ హోస్టెస్ ఏదో గొణుక్కుంటూ క్యాబిన్‌లోకి వెళ్లిపోయింది. మా ఆవిడ ఏదో అనబోతుంటే నేను కటువుగా అన్నాను.

"చూడు ప్రియా! ఇప్పుడు రాత్రి పన్నెండున్నరైంది. మాట్లాడకుండా గమ్మున కళ్లు మూసుకొని పడుకో!"

ఆ మాటతో ప్రియ చిలిపిగా నావైపు చూస్తూ–

"అలాగా ఇప్పుడు మనం గాలిలో నలభైవేల అడుగుల ఎత్తులో ఉన్నాం. ఇప్పుడు మీరు చెప్పిన టైము ఇటలీ టైమా!... సింగపూర్ టైమా.... లేక ఇండియా టైమా .. ఏ టైమని పడుకోమంటారు?" అంటూ నిర్లక్ష్యంగా ఒక చూపు విసిరింది.

నా ఛాతిలో ఎవరో పిడికిలితో గుద్దినట్లయింది. కండ్లలో తారలు కనిపించి చీకట్లు కమ్మాయి. గత ముప్పై సంవత్సరాలుగా ఉద్యోగంలో యమ బిజీగా ఉండిపోయిన నేను ప్రియ ఇంకా చిన్నపిల్లే అనుకుంటున్నాను. కానీ కాదు. ఈ కాలంలో ఈవిడ చాలా ఎదిగిపోయింది. ఇంగ్లీషు నేర్చుకుంది. ప్రపంచ జ్ఞానం వంటబట్టింది. ఎన్నో విషయాలు నేర్చుకుంది. చూడబోతే అమాయకంగా నటిస్తూ నన్నొక ఆటపట్టిస్తూ ఉన్నట్లుంది. అని ఆలోచిస్తూ నేను సీట్లో జారగిల పడుతూండగా మా ఆవిడ నా ముక్కు దగ్గర యుడికొలోన్ పేపర్ పెట్టి–

"టేకిట్ ఈజీ మిస్టర్ శ్రీరాం" అన్నది చిరునవ్వు మేళవించి.

ఎక్కడో ఆల్ప్స్ పర్వతశ్రేణుల అందాల లోయల ఒడిలో దోగాడుతూ ప్రకృతి రమణీయకత తను పల్లవించే కుగ్రామంలో వచ్చే జన్మలో పుట్టాలన్న నా కోరిక మీద దెబ్బకొట్టినట్లు ఆమె గుర్తుచేసిన జననీ జన్మభూమిశ్చ శ్లోకం విమానం ఉయ్యాల్లో నా మనసుపాడిన జోలపాటగా వినిపిస్తుంటే హాయిగా నిద్రలోకి జారుకొన్నట్లు గుర్తు. ★